సేవాలాల్ అందరికి ఆదర్శపాయుడు

- సంత్ సేవాలాల్ చూపిన సన్మార్గాలు అందరికీ ఆచరణీయం
- దౌర్జన్యానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి .చిన్నారెడ్డి

సేవాలాల్ జయంతి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బంజారాలు

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాగవరం గ్రామ శివారులోని సేవాలాల్ భవన్‌లో సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల ఉన్నతాండాల నుండి గిరిజనులు హాజరు కాగా లంబాడి మహిళలు తమ సాంప్రదాయ దుస్తులతో వేడుకలకు హాజరయ్యారు. ముందుగా సేవాలాల్ మహారాజ్, మేరమ యాడి దేవతకు మహాబోగ్ (హోమం) కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ప్రణాళికా సంఘంఉపాధ్యక్షుడు డా.జి చిన్నారెడ్డి లంబాడి పూజారులు రాజ్ పవార్, బిక్షియా నాయక్‌తో కలిసిసాంప్రదాయ బద్దంగా హోమంలో నెయ్యి,కడావ్ ప్రసాదం వేసి నైవేద్యం సమర్పించారు. జిల్లాలోని సమస్త ప్రజలు ఆయురారోగ్యాలు, ధన ధాన్యాలతో వర్ధిల్లే విధంగా ఆశీర్వదించాలని ప్రార్థించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శాసన సభ్యులు మాట్లాడుతూ సేవలాల్ అందరికీ ఆదర్శప్రాయుడని, జీవ హింస చేయరాదని, అబద్ధం మాట్లాడవద్దు, బోధించారని గుర్తు చేశారు. సేవాలాల్ 286వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, ఇందుకు రాష్ట్రంలో రూ.3.00 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గానికి రూ. 2.68 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తన నియోజకవర్గంలో సేవాలాల్ దేవాలయాన్ని నిర్మించేందుకు అదే విధంగా ఇప్పుడు ఉన్న సేవాలాల్ భవన్ అన్ని వసతులతో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.జి చిన్నారెడ్డిమాట్లాడుతూ దేవతను మెప్పించి చనిపోయిన తన ఎద్దులను, గుర్రాన్ని బతికించుకొని తాను మెరామ యాడికి సేవకుడు అయిన సేవాలాల్ చాలా గొప్ప పుణ్యాత్ముడని కొనియాడారు. దౌర్జన్యానికి వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో పోరాటం చేసిన యోధుడని అన్నారు.దొంగతనాలు చేయొద్దు, మాంసాహారం తినొద్దు అని బోధించారని గుర్తు చేశారు. గిరిజనులు కష్టపడే తత్వం గలవారని బి.సి లో ఉన్న బంజారాలను 1956 లో అప్పటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఎస్టీ జాబితాలో చేర్చారని, తద్వారా వారికి ఉద్యోగాలు,పదోన్నతుల్లోరిజర్వేషన్ పొందుతున్నారని అన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధించవచ్చని అందువల్ల ప్రతి బంజారాలు చదువుకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత చదువులు పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య,వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గిరిజనులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వనపర్తి జిల్లాకు ఎస్టీ గురుకుల పాఠశాల తీసుకు రావడంలో కృషి చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పి. సీతారాం నాయక్, గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిపి కిచ్చా రెడ్డి, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు చంద్రు నాయక్, గిరిజన ఉద్యోగులసంఘం అధ్యక్షుడు అర్జున్ నాయక్, మాజీ జడ్పీటిసి హనుమంతు నాయక్, వి.రాధాకృష్ణ, సూర్యనాయక్, కృష్ణా నాయక్, గిరిజన ఉద్యోగులు, గిరిజన మహిళలు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ఆన్ లైన్ ద్వారా ఇసుక

- కన్మనూర్ రీచ్, పాన్నకల్ రీచ్‌లల్లో అవకాశం
- సమీక్షలో కలెక్టర్ విజయేంద్ర బోయి

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి,హాజరైన అధికారులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: జిల్లాలో అడ్డాకుల మండలంలో కన్మనూర్ రీచ్, పొన్నకల్‌లో రెండు ఇసుక రీచ్‌ల నుండి మన ఇసుక వాహనం ద్వారా ప్రభుత్వ, స్థానిక గృహ నిర్మాణ అవసరాలకు ఆన్లైన్ లో ఇసుక సరఫరాకు బుక్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు .శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పోలీస్‌అధికారులు,తహశీల్దార్‌లు, ఎస్‌హెచ్‌ఓలు, ఇరిగేషన్, హౌసింగ్ అధికారులతో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఇసుక సరఫరా,అక్రమ రవాణా అరికట్టడంపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన మిగతా ఇసుక రీచ్‌లను ప్రారంభించి మన ఇసుక వాహనం ద్వారా,స్థానిక గృహనిర్మాణ అవసరాలకు ఇసుక సరఫరా చేయాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌ల నుండి ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు కూడా స్థానికంగా ఉచితంగా ఇసుకసరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇసుక కొరత ఉన్న చోట క్రషర్ ఇసుక (రోబో ఇసుక) ఉపయోగించవచ్చని, వినియోగదారులకు అవగాహన కలిగించాలని అన్నారు. 2024 ఫిబ్రవరి 16 న హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఫిల్టర్ ఇసుక తయారీ నిషేధం కనుక పిల్టర్ ఇసుక తయారు చేస్తే అటువంటి వారిపైకఠిన చర్యలు తీసుకోవాలని మండల టాస్క్ఫోర్స్ కమిటీలను కలెక్టర్ఆదేశించారు.పోలీస్ శాఖ ఎస్‌హెచ్ఓ, తహశీల్దార్, ఎంపిఓ, ఏఈ ఇరిగేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన మండల టాస్క్ పోర్స్ టీమ్‌లు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ గట్టినిఘా ఉంచాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేసిన వాహనాలు సీజ్‌చేసి పెనాల్టీలు విధించాలని ఆదేశించారు అన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్‌డిఓ.డిఎస్‌పిలు తనిఖీలు నిర్వహించి పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎస్‌పి డి.జానకి మాట్లాడుతూ పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక అక్రమ రవాణా నిరోధానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,గనుల శాఖ సహాయ సంచాలకులు సంజయ్ కుమార్, భూ గర్భ జల వనరుల శాఖ డిడి రమాదేవి,డిఆర్‌డి ఈ నర్సింహులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీసంతు సేవాలాల్ మహారాజ్ జయంతి

- మహనీయుని ఆశయం కోసం ప్రతి గిరిజన బిడ్డ ముందుకు సాగాలి
- ఎంపీ డీకే అరుణమ్మ, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి

రాజాపూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రాజాపూర్ మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు, ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భోగ్ భండార్ కార్యక్రమానికి హాజరైన ఎంపీ డీకే అరుణమ్మ, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి, బీఆర్ఎస్ యువనేత చించోడు అభిమన్యురెడ్డి శ్రీసంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొని సేవాలాల్ మహారాజ్ కు భోగ్ బండార్ సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఆశయం కోసము ప్రతి ఒక్క గిరిజన బిడ్డ ముందుకు సాగాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించి ఈ కార్యక్రమానికి సహకారం అందించిందని ఇలాంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ప్రతి గిరిజన బిడ్డ జాతి అభివృద్ధి కోసం పాటుపడాలని అప్పుడే సేవాలాల్ మహారాజ్ ఆశయం నెరవేరుతుందన్నారు. అనంతరం రాజాపూర్ మండల గిరిజన నాయకులు శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధులలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నాయకులు యువజన సంఘాల నాయకులు వివిధ పార్టీల గిరిజన నాయకులు గిరిజనులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి

ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

కోయిలకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: గిరిజనుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన కోయిలకొండలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కోయిలకొండ మండలంలోని ప్రతి గిరిజన తండా నుంచి వందలాదిగా గిరిజనులు మండల కేంద్రమైన కోయిలకొండకు చేరుకొని నృత్యాలు చేస్తూ ఆడిపాడుతూ ఉత్సవాలలో పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే పర్ణికరెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.సంతు సేవాలాల్ ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలను కోయిలకొండ మండలంలో ఏర్పాటు చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గిరిజనులకు హామీని ఇచ్చారు. సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన గిరిజనులు అందరికీ కేంద్రమైన కోయిలకొండకు చెందిన బంగారు నగల షాపుయజమాని రమేష్ చౌదరి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్ గౌడ్, గిరిజన నాయకులు రవి నాయక్, మహేందర్ నాయక్, రాజు నాయక్, రాము నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ రామస్వామి, పిట్ల శేఖర్ ,మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు విక్రమ్ తేజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పనులకు ఆటంకం వద్దు అండగా నేనుంటా..

- ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం
- మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి

గిరిజనుల పొలాలను పరిశీలిస్తున్న కుంభం శివకుమార్‌రెడ్డి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకా నికి సంబంధించిన పనుల్లో ఆటంకం కలిగించవద్దని అండగా రైతులకు నేనుంటానని డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. శనివారం దామరగిద్ద తాండ సమీపంలో జరుగుతున్న పనుల వద్ద గిరిజనులు పనులకు ఆటంకం కలిగిస్తున్నారని సమాచారం తెలు సుకున్న కుంభం శివకుమార్‌రెడ్డి శనివారం దామరగిద్ద తండా సమీపంలో జరుగుతున్న పను లు, గిరిజనుల పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడుతూ నారాయణపేట కొడంగల్ ఎత్తిపో తల పథకం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ పథకం కావడం మనందరి అదృష్టం అన్నారు. పథకం ఏర్పాటు విషయంలో జరుగుతున్న పనులకు ఆటంకం కలిగించకుండా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. భూమి కోల్పోతున్నామని రైతులు దిగులు పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నష్టపరిహారం సైతం అందజేస్తుందన్నారు.అక్కడున్న రైతుల దగ్గరకువెళ్లి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ పథకం ఏర్పాటుతో ఈ ప్రాంత వాసుల రూపురేఖలు మారుతాయన్నారు. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి హాయంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. కుంభం శివకుమార్‌రెడ్డి వెంటసింగిల్ విండో అధ్యక్షులుపుట్టి ఈదప్ప,నాయకులు శరణ్ నాయక్, బాల్‌రెడ్డి,ఖాజా మియా, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వన్ నేషన్ వన్ రేషన్‌కు శ్రీకారం

వన్ రేషన్ వన్ రేషన్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ధన్వాడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మరికల్ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ నేషన్ వన్ రేషన్లో భాగంగా నారాయణ పేట్ జిల్లాను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. శనివారం నెట్వర్క్ ఇంటర్ఫేస్ కార్డ్ అధికారి అన్నపూర్ణ రేషన్ డీలర్లకు మరికల్ మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. రేషన్ ఇస్తున్న విధానంపై ఆమె రేషన్ డీలర్లతో చర్చించారు. స్మార్ట్ కార్డులో వస్తున్న మార్పులకు అనుకూలంగా రేషన్ విధానము చేపట్టాలని దీనిపై డీలర్లకు సమగ్ర అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ వినోద్ ముకుందరెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత

- బిఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండండి
- స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి
- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

కొత్తకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత ఉందని బిఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. శనివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కొత్తకోట మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్యతితులుగా హాజరై మాట్లాడారు. వచ్చే స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత ఉందని గ్రహించిన ముఖ్యమంత్రి ఇప్పటికిప్పుడు స్థానిక ఎన్నికలు పెడితే ఒక్క సీటు కూడా గెలవలేమని అందుకే మరో 4 నెలలు పొడగించిపరీక్షల పేరుతో పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికి కెసిఆర్ ను కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపురిత హామీలకు మోసపోయిన ప్రజలు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సంసిద్ధంగా ఉన్నారని అన్నారు. ఇప్పుడు ఉన్న బిఆర్ఎస్ కార్యకర్త ధైర్యంగా పార్టీ కొరకు పని చేయాలనీ మనకు మంచి రోజులు రాబోతున్నాయని పేర్కొన్నారు. మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తప్పకుండ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. గ్రామాలలో ప్రజలతో మమేకమై ప్రజాదరణఉన్న వ్యక్తులను ఒక్కరిని మాత్రమే సర్పంచ్, ఎంపీటీసీలను ఎంపిక చేసుకొని వారి గెలుపుకోసం అందరం పని చేయాలనీ సూచించారు. ఎన్నికల్లో కోపాలు, ఈర్షలు ఉంటే వదిలెయ్యాలని మన పార్టీని గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని చెప్పారు. ఇప్పుడు ఉన్న వాళ్ళకే భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు వామన్‌గౌడ్, విశ్వేశ్వర్,మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, కొండారెడ్డి, ఆకుల శ్రీను, నాగన్న, జగన్మోహన్ రెడ్డి,నాగవర్ధన్ రెడ్డి, వడ్డే శ్రీను, గాడిల ప్రశాంత్, అయ్యన్న, ఖాజామైనొద్దీన్, యాదయ్య, రవీందర్ గౌడ్, హోటల్ రాజు, నరోత్తమ్ రెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మీ ఐక్యత ఎప్పుడూ విచ్ఛిన్నం కారాదు

- పదేళ్లలో రాజరికపాలన.. ఇప్పుడు ప్రజా పాలన
- రాష్ట్ర పునర్నిర్మాణంలో మిమ్మల్ని భాగస్వాములుగా చూస్తున్నాం.. బానిసల్లా కాదు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- టిజిఓల నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మీ ఐక్యత ఎప్పుడూ విచ్ఛిన్నం కారాదు, మీరంతా ఒకే కులం, అది ఉద్యోగుల కులం అయ్యి ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఐడిఓసి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు స్వేచ్ఛగా మాట్లాడుకోవడానికి కూడా వీలు లేకుండా ఉండేదని,నాడు ఉద్యోగుల కోసం, వారి డిమాండ్ల కోసం పోరాటం చేసే నాయకుల పైన కేసులు నమోదు చేశారని, మీ కృషి లేకుంటే, మీరు సకల జనుల సమ్మెలో భాగస్వామ్యం కాకుంటే, మీ శ్రమ లేకుంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేదేనా అని ఆయన ప్రశ్నించారు. కాని తెలంగాణ రాష్ట్రం కేవలం ఒక వ్యక్తి పోరాటం, ఒక కుటుంబం చేసిన పోరాటాల చేతనే వచ్చిందని ప్రచారం చేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. ఒక వ్యక్తి కోసమో, ఒక కుటుంబం కోసమో పనిచేయడం అది స్వేచ్ఛ కాదన్నారు. అలాగే మీ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.నాడు పాలకులకు పాదాక్రాంతం చేసిన రోజులను చూశామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలా చేయడం తప్పు అని ఆయన హితవు పలికారు. మనిషిగా జీవిస్తూ మన ధర్మం, మన బాధ్యత మరిచిపోరాదని ఆయన చెప్పారు. ఉద్యమం అంటే నాడు కొందరు స్వార్థం అని భావించారని, తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు ప్రయత్నం చేశారని, పెద్ద పెద్ద నాయకులు సైతం తెలంగాణా ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు చేశారని ఆయన గుర్తు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో జరిగింది రాజరిక పాలన అని, ఇప్పుడు ఉన్నది ప్రజాపాలన అని ఆయన స్పష్టం చేశారు ఉద్యోగులు అంటే బానిసలుగా మేము భావించడం లేదని, తెలంగాణ పునర్నిర్మాణంలో మిమ్మల్ని భాగస్వాములుగా చూస్తున్నామన్నారు. మీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోమని ఆయన స్పష్టం చేశారు. రూ.23 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశామని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వేల కోట్ల రూపాయలు కిస్తులకు చెల్లిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైన ఆర్థిక భారం పడుతున్నా,ఆర్థిక పరిస్థితి అంతాబాగా లేకపోయినా, ఉద్యోగులను అర్థం చేసుకుంటున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, మీకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా ప్రతి నెలా మొదటి తేదిన మీ జీతాలు చెల్లిస్తున్నామని ఆయన తెలిపారు. మీ సమస్యలను ప్రభుత్వం త్వరలో తప్పకుండా పరిష్కరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.విజయ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, టిజిఓ నాయకులుకె.వరప్రసాద్, ఏలూరి శ్రీనివాసరావు,శ్యాం, ఎ.సత్యనారాయణ, బక్కా శ్రీనివాస్, మాచర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేంద్ర బోయి

ఇసుక అక్రమ రవాణాపై నిఘా

చిన్న చింతకుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఎస్పీ జానకి ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి అక్రమంగా ఇసుక తరలింప పై టాక్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు మండల తహసిల్దార్ ఎల్లన్న తెలిపారు. మండల కేంద్రానికి తహసిల్దారు ఎల్లన్న, మండల పంచాయత్ రాజ్ అధికారి అనిల్ కుమార్, ఎస్సై రామ్‌లాల్, ఇరిగేషన్ ఏఈ కిషన్ నాయక్, ఫారెస్ట్ అధికారి కిషన్‌రావు, పంచాయతీ కార్యదర్శి సంతోష్, మద్దూర్, కురుమూర్తి గ్రామాలకు రెవెన్యూ ఇన్ స్పెక్టర్ శశికరణ్, వడ్డేమాన్, నెల్లికొండి గ్రామాలకు రెవెన్యూ ఇన్ స్పెక్టర్ మహ్మద్ అమీర్‌ల తోపాటు పంచాయతీకార్యదర్శులు నియమించినట్లు ఆయన తెలిపారు .మండలంలోని ఊక చెట్టు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పోలీస్ అధికారులకు డిమోబిలైజేషన్ పోలీస్ అధికారులకు సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ కార్యక్రమంలో భాగంగా శనివారం నారాయణపేట జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అందరికి అడిషనల్ ఎస్పీ (డిఎఆర్)ఎండీ.రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల డిటిసి ట్రైనింగ్ సెంటర్ పోలీసులకువార్షిక ఫైరింగ్ ప్రాక్టీసు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు, శాంతి భద్రతలు పరీక్షించడానికి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటు అన్ని రకాల ఆయుధాల పరిజ్ఞానంపై పట్టు సాధించడానికి, ప్రజల రక్షణ కొరకు పోలీసుల వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునేందుకుఈఫైరింగ్ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని రెండురోజులపాటు నిర్వహించిన ఫైరింగ్ శిక్షణను జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ హాజరై ఫైరింగ్ ప్రాక్టీస్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్ర మంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, ఆర్ఐ అడ్మిన్ నరసింహ, సిఐలు శివశంకర్, రాజేందర్ రెడ్డి, సైదులు, ఆర్ఎస్సై శివశంకర్, ఎస్ఐలు, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తరగతి గదుల్లోనే విద్యార్థుల భవిష్యత్

తెలకపల్లి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తు తరగతిగదులలోనే రూపుదిద్దుకుంటుందని ప్రధానోపాధ్యాయులు చల్మారెడ్డి అన్నారు. శనివారం మండలం పరిధిలోని కార్వంగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ల్యాబ్ ఇన్ఫర్మేటిక్ సాఫ్ట్వేర్ సంస్థ బేగంపేట వ్యవస్థాపకులు ఎన్.రాజశేఖర్, వారి ఆఫీస్ టీం, గ్రామ వాసి అసోసియేట్ ప్రొఫెసర్ డా. జి జగన్ ఆధ్వర్యంలో పాఠశాలలో 8,9,10వ తరగతి విద్యార్థులకు చక్కటి మోటివేషన్ క్లాస్ ఇచ్చారు. అలాగే ఎం.రాజశేఖర్ తండ్రిఈ పాఠశాలలో గతంలో సైన్స్ టీచర్‌గా పని పనిచేశారని రాజశేఖర్‌కూడా తండ్రితో పాటు ఇక్కడనే విద్య నభ్యసించారు. వీరు జననీ జన్మభూమిశ్చ స్వర్గదపీగరియేసి అన్నట్టుగా కారువంగ గ్రామంపై మక్కువతో పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం కోసం విద్యార్థులందరికీ ఒక స్కూల్ బ్యాగ్, పరీక్ష ప్యాడ్, కంపాస్ బాక్స్ పెన్నులు మొదలైన దాదాపులక్ష రూపాయలు విలువచేసే విద్యా సామాగ్రిని విద్యార్థులందరికీ అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డా.జగన్, జిహెచ్ఎం చలమారెడ

కార్యదర్శులు గ్రామాలలో అందుబాటులో ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ నర్సిరెడ్డి

వెల్దండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమని, గ్రామాల్లో కార్యదర్శులు అందుబాటులో ఉండాలని డీఎల్‌పీఓ నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి అధ్యక్షతన శనివారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి డీఎల్‌పీఓ నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కార్యదర్శులు ప్రతి రికార్డ్ నమోదు చేయాలని, ఇంటి బిల్లులను సకాలంలో వసూలు చేసి దీంతో పాటు ఎల్‌ఆర్‌ఎస్ పూర్తి చేయాలని, ఏ మాత్రం అశ్రద్ధ వహించిన చర్యలు తప్పవన్నారు. పూర్తి బాధ్యతతో విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన విగ్రహ పున: ప్రతిష్ట పూజలు

కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలంలోని మార్చాలా గ్రామంలో శ్రీ సీతా రామ లక్ష్మణ ఆంజనేయ స్వామి, ధ్వజస్తంభ ఏర్పాటు పూజలు శనివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి.ఆది, సోమవారాల్లో నిర్వహించే ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. శనివారం మొదటి రోజు గణపతి పూజ, దీక్షాధారణ దేవతల హోమం కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు భోజన ప్రసాదాలు పంపిణీ చేశారు.

ముస్లిం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

గద్వాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ టీజీఎంఎఫ్‌సీ ద్వారా మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఉచిత గృహ కుట్టుమిషన్లను అందిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.పి. రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ మహిళా దరఖాస్తుదారులు టిజిఓబిఎంఎంఎస్ వెబ్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు/ ఆహార భద్రత కార్డు,వీటితోపాటు వయోపరిమితి 18-55సంవత్సరాల మధ్య ఉండి, కనీస విద్యార్హత 5 వ తరగతి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు ఉండి, శిక్షణ ధృవీకరణ పత్రాలను జతచేసి జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి కార్యాలయంలో మార్చి 2వ తేదీలోగ సమర్పించాలని ప్రకటన ద్వారా ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ బాలిక విద్యను ప్రోత్సహించాలి

◆ జిల్లా సంక్షేమ అధికారి కే.సుధారాణి

మొక్కలు నాటుతున్న జిల్లా సంక్షేమ అధికారి కే.సుధారాణి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు కూడా బాలిక యొక్క విద్యను ప్రోత్సహించాలని జిల్లా సంక్షేమ అధికారి కే.సుధారాణి పేర్కొన్నారు. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో దశాబ్ది వేడుకలలో భాగంగా అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి కే.సుధారాణి మాట్లాడుతూ అమ్మాయికి చదువు చెప్పు ఆమె ప్రపంచాన్ని మారుస్తుందనీ అన్నారు. ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలి అంటే చదువు అనేది ఒక ఆయుదంగా ఉపయోగపడుతుందని, ప్రతిఒక్కరు కూడా బాలిక యొక్క విద్యను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. చెట్టు ఏ విధంగా భవిష్యత్తులో పర్యావరణానికి, మనిషి జీవనానికి ఉపయోగపడుతుందో అమ్మాయి చదువు కూడా కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అటవీశాఖ యొక్క సహకారంతో పాఠశాల ఆవరణలో అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.సుధారాణి, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ రాణి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్‌భాస్కర్,సూపర్వైజర్ వినోద, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ కిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ

గద్వాల, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: గద్వాల పట్టణంలోని ఎస్వి ఈవెంట్ హాల్ లో పారుచర్ల సురేందర్ రెడ్డి కుమారుడు, చింతల కుంట హనుమంతు రెడ్డి కుమార్తె వివాహానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి, రామాంజనేయులు ,బిజెపి నాయకులు బండల వెంకట రాములు, త్యాగరాజు, మిర్జాపురం రామచంద్ర రెడ్డి, శేషంపల్లి జనార్దన్ రెడ్డి ,మళ్ళెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి, రఘు గౌడ్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

ఆత్మకూరులోని శ్రీవాణి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్న విద్యార్థులు

ఆత్మకూరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని శ్రీ వాణి పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు శనివారం రోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని 60 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు, వివిధ శాఖలకు అధికారులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం పాఠశాల ప్రిన్సిపల్ లతా విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని అమూల్య జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తూ జిల్లా విద్యాధికారిగా ప్రసన్నకుమార్ చక్కగా విధులునిర్వహించడం పట్ల పాఠశాల యాజమాన్యంతో పాటుగా పలువురు అభినందించారు. అనంతరం వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం తరపున విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల యాజమాన్యం గంగాధర్,లతాతో పాటుగా పలువురు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పెబ్బేరు, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: పెబ్బేరు మండలంలో కంచిరావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయుల వ్యవహరించి విద్యా బోధన చేశారు. సమాజ నిర్మాణ రూప శిల్పి ఉపాధ్యాయుడు. ఉదయం ప్రార్థన సమయం నుండి తరగతులకు అన్ని సబ్జెక్టులకు బోధనోపకరణాల సహాయంతో డిజిటల్ ప్యానెల్ బోర్డులను ఉపయోగిస్తూ వివిధ రకాల బోధనభ్యాసన కృత్యాల ద్వారా చక్కటి బోధన చేశారు. వారితో పాటు మరికొందరు పర్యవేక్షణ అధికారులు కూడా పాత్ర పోషించారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో పాఠశాల ఒక కీలకమైనదని మధురమైన జ్ఞాపకమణి విద్యార్థులు వివిధ రకాల నైపుణ్యాలను వెలికి తీసి సృజనాత్మకతను పెంపొందించి ఒకే వేదిక పాఠశాలనేని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చక్కగా బోధించిన విద్యార్థులకు ఎండి సన మొదటి బహుమతి, సాయిచరణ్ ద్వితీయ బహుమతి, అభినాయక్ తృతీయ బహుమతులను పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, శ్రీదేవి, రాజు, శ్రీనివాస్ గౌడ్, అనురాధ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుంది

- చదువుకున్న పాఠశాలకు సేవ చేయడం అభినందనీయం
- సామాజిక సేవకు ముందుకు రావాలి
- అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదులలోనే రూపుదిద్దుకుంటుందని కార్వంగ గ్రామ వాసి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్‌అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలం కార్వంగ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులుచల్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యమంలో "ల్యాబ్ ఇన్ఫర్మేటిక్ సాఫ్ట్వేర్ సంస్థ "బేగంపేట వ్యవస్థాపకులు ఎన్.రాజశేఖర్ కార్యాలయ బృందం, కార్వంగ గ్రామ వాసి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జగన్ ఆధ్వర్యంలో పాఠశాలలో8,9,10వ తరగతివిద్యార్థులకు చక్కటి అవగాహన తరగతులు నిర్వహించారు. అలాగే ఎం రాజశేఖర్ తండ్రి ఈ పాఠశాలలోగతంలో సైన్స్ ఉపాధ్యాయులుగా పనిచేశారని, రాజశేఖర్ కూడా తండ్రితో పాటు ఇక్కడనే విద్య నభ్యసించారని గుర్తు చేశారు. గ్రామంపై మక్కువతో పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం కోసం విద్యార్థులందరికీ ఒక

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

స్కూల్ బ్యాగ్, పరీక్ష ప్యాడ్, కంపాస్ బాక్స్, పెన్నులు మొదలుగు దాదాపు లక్ష రూపాయలువిలువ చేసే విద్యా సామాగ్రిని విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలన్న లక్ష్యంతో విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులందరికీ బిస్కెట్స్ స్వీట్స్ అందించారు.ఈకార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీకాంత్, మురళీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పత్తికొండ రాము, శ్రీనివాస్,విజయ్‌రెడ్డి, కురుమూర్తి,శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

మాతృభాషను మరవద్దు

◆ కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమ్మానుయేల్

కొల్లాపూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మాతృభాషలో విద్యను అభ్యసించడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమ్మానుయేల్ అన్నారు.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని, తెలంగాణ తెలుగు సబ్జెక్టు ఫోరం ఆధ్వర్యంలో శనివారం రోజు కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో, మండల స్థాయి తెలుగు ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఇమ్మానియేల్ ప్రశ్నాపత్రాన్ని విడుదల చేసి, పరీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానాన్ని సంపాదించడానికి ఎన్ని భాషలు అయినా నేర్చుకోవచ్చు గానీ, మాతృభాషను మాత్రం విస్మరించవద్దని అన్నారు. తెలంగాణ తెలుగుసబ్జెక్ట్ ఫోరం జిల్లా బాధ్యులు,పరీక్షా నిర్వాహకులు వేదార్థం మధుసూదన శర్మ, డాక్టర్ గూడెల్లి శ్రీనులు మాట్లాడుతూ, కన్నతల్లి వంటి మాతృభాషను ప్రతి ఒక్కరు గౌరవించాలని, ఇతర భాషల మోజులో పడి మాతృభాషను

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

దూరం చేసుకోవద్దని అన్నారు.స్వేచ్ఛగా మన భావాలను ఇతరులతో వ్యక్తం చేయడానికి మాతృభాషనే ఎంతో ఉపకరిస్తుందని వారు అన్నారు.తెలుగు ప్రతిభా పరీక్షకు కొల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో చదివే 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి తెలుగు ప్రతిభా పరీక్షలో జిల్లా పరిషత్ గాంధీ స్మారక ఉన్నత పాఠశాలకు చెందిన వెంకటేష్ ప్రథమ స్థానాన్ని పొందగా, జిల్లా పరిషత్ నార్లాపూర్ పాఠశాలకు చెందిన భారతి శ్రావణిలు ద్వితీయ, తృతీయ స్థానాలను పొందారు.ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఖుర్బాన్‌అలి,మల్లికార్జున్, శ్రీదేవి, సుదర్శన్, నిరంజన్,బషీర్, బాలు,గంగన్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 17న ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల

కొత్తకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : ఈ నెల 17 న తెలంగాణ ఉద్యమ రథసారథి స్వరాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కొత్తకోటలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు వినూత్న జన్మదిన శుభాకాంక్షల వృక్షార్చన మరో హరిత బృహత్ కార్యానికి శ్రీకారం చుట్టాలని కోరారు. అందులో మేము సైతం, నేను సైతం, అంటూ పచ్చటి మొక్కే, మా జన నేతకు ఘన కానుక అని అన్నారు. ఆకాంక్షలు నెరవేర్చి, ఆత్మగౌరవ బావుటా ఎగరేసి స్వరాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ బావు కెసిఆర్ పసికూన రాష్ట్రాన్ని, దేశానికే తలమానికంగా నిలిపిన రాజకీయ చాణక్యుడు, తానే తెలంగాణమై, తానే తెలంగాణ గళమై, దళమై, బలమై, వివక్ష నిప్పులగుండం నుంచి తల్లి తెలంగాణను విముక్తం చేసి, తెనగాణ రాజకీయ చైతన్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. సబ్బండ సంక్షేమ

కొత్తకోటలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

రాజ్యమంటే, తెలంగాణ సుపరిపాలనమేని ప్రకటించి, తెలంగాణ మోడల్ కు యావత్ దేశమంతా జేజేలు కొట్టంచి వినువీధిలో తెలంగాణ ఆత్మగౌరవ పతాకను సగర్వంగా రెపరెపలాడించిన నాటి, నేటి ఉద్యమ నేతకు వృక్షార్చనతో పాదాభివందనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లు వామన్ గౌడ్, విశ్వేశ్వర్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, గాడిల ప్రశాంత్, అయ్యన్న, పండ్ల రాములు, రవీందర్ రెడ్డి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్టకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

◆ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు

పెబ్బేరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్టకు ప్రతి ఒక్కరు సహకరించాలని పెబ్బేరు, చెలిమిళ్ళ అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు కోరారు. శనివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెబ్బేర్ మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ చౌరస్తాలో ఉన్నటువంటి అంబేద్కర్ పార్కులో వచ్చే ఏప్రిల్ నెలలో అంబేద్కర్ జయంతికి నూతనంగా కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని నిర్ణయించుకున్నామని వారు తెలిపారు. అందుకు గత పాలకవర్గం ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎక్కడ లేనివిధంగా మన పెబ్బేరులో 80లక్షల వ్యయంతో అంగరంగ వైభవంగా అంబేద్కర్ పార్కును సుందరంగా తీర్చిదిద్దారని అందుకోసం గత పాలకవర్గానికి పెబ్బేరు, చెలిమిలా అంబేద్కర్ యువజన సంఘాల తరఫు నుంచి ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు అన్నారు. అయితే అదే పార్కులో గత పాలకవర్గం ఆధ్వర్యంలో స్థాపించినటువంటి అంబేద్కర్ ఫైబర్ విగ్రహాన్ని తొలగించి అదే స్థానంలో నూతనంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని నిర్ణయించుకున్నామని అందుకోసం ఇప్పుడు ఉన్నటువంటి ఫైబర్ విగ్రహాన్ని తొలగించినప్పుడు గత పాలకవర్గం స్వచ్ఛందంగా సహకరించాలని ఎలాంటి అవాంఛన సంఘటనలు జరగకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరికి

సమావేశంలో మాట్లాడుతున్న అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు

ఉండాలని వారు కోరారు. అలాగే నూతనంగా అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నిర్మిస్తున్నందుకు పెబ్బేరు మున్సిపాలిటీ, మండలంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ గ్రామాల ప్రజలు, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి పెబ్బేరు, అంబేద్కర్ యువజన సంఘాలకు తోడుగా ఉండాలని ప్రతిఒక్కరిని కోరుతున్నామని ఈసందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడుకేశపాక మహేష్,చెలిమిల యువజన సంఘం అధ్యక్షుడు తిమ్మనగారి మహేష్, సంఘం సభ్యులు గంధం ఉత్తంకుమార్, సహదేవుడు,ఎర్రం భరత్, గంధం సునీల్, అడ్డాకుల రాజు, గంధం పాండు, సిద్దిఅశోక్, దేవరపల్లి వెంకటేష్, సిద్దిపవన్,డి కురుమూర్తి, తిమ్మన్నగారి రాములు తదితరులు పాల్గొన్నారు.

దళిత విద్యార్థి చేతులు నరకడం ఆటవికం

మక్తల్ టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: రెండు రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రంలోని శివగంగై జిల్లా మానుమదురై ప్రాంతానికి చెందిన డిగ్రీ విద్యార్థి అయ్యస్వామి అనే దళితుడు బుల్లెట్ బండిని నడపటాన్ని జీర్ణించుకోలేక ఆధిపత్య కులాలకు చెందిన తోటి విద్యార్థులు అతడి చేతులు నరకడం ఒక ఆటవిక చర్య ఇది కుల దురహంకారానికి నిదర్శనమని అని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.శనివారం స్థానిక మక్తల్ లోని ప్రభుత్వ విశ్రాంతి గృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అంతేకాకుండా ఈఘటనకు పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు తల్వార్ నరేష్ మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో కుల దురహంకారంతో దళిత విద్యార్థి చేతులు నరికిన ఘటనను ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలను తీసుకువచ్చి దళితులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్, అంబేద్కర్ యువజన సంఘం ఉప్పరపల్లి అధ్యక్షులు బాలకిష్టయ్య,అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్ క్రియాశీలక సభ్యులు తల్వార్ నరేష్, తేజ, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంబ్కేర్ యువజన సంఘం నాయకులు

ఉపాధ్యాయుల కృషి అభినందనీయం

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కృష్ణ, ఫిబ్రవరి15 ప్రభాతవార్త : ముడుమల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం (పీటీఎం)పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ఎప్పటిలాగే మూడవ శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను ప్రధానోపాధ్యాయులు శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భారతి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ ఆధ్వర్యంలో పేరెంట్స్‌తో విద్యార్థుల 40 రోజుల ప్రణాళిక అమలుకు తీసుకుంటున్న చర్యలు, విద్యార్థుల సామర్థ్యాల అభివృద్ధి గురించి, వెనుకబడిన విద్యార్థుల చదువులపై ప్రత్యేక శ్రద్ధ చూపడంలో తల్లిదండ్రుల సహకారం ఉండాలని, విద్యార్థుల గైర్హాజరు సమస్యలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాల అభివృద్ధి గురించి చర్చించారు. అనంతరం 1 నుండి 5వ తరగతి వరకు విద్యార్థులను తెలుగు, హిందీ, ఆంగ్లము, గణితము పరిసరాల విజ్ఞానము, ఆరోగ్య పరిశుభ్రత తదితర విషయాలను వారి తల్లిదండ్రుల సమక్షంలో తరగతి గదిలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగావిద్యార్థుల తల్లిదండ్రులు బడి వాతావరణం ఉపాధ్యాయుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

బిజెపిలోకి వలసలు ప్రారంభం

ఎంపీ డీకే అరుణ సమక్షంలో బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు

గద్వాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సమక్షంలో మల్దకల్ మండలం బీజేపీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేంకటేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా బీజేపి పార్టీలో వి.వాసు రెడ్డి శనివారం చేరారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయులు, బండల వెంకట్ రాములు, త్యాగరాజు, కేశవులు, తిరుమలేష్, కృష్ణరెడ్డి, బల్‌రాముడు,ఎల్కూర్ శ్రీనివాసరెడ్డి,ఉప్పల తిమ్మా రెడ్డి, గోకారి, ఎల్ఐసి రామకృష్ణ, కృష్ణంరాజు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘాల గడువు పెంపు

గద్వాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : చేనేత సహకార సంఘాల యొక్క పర్సన్ ఇంచార్జ్ కమిటీల (పిఐసి) పదవి కాలం మరో 6 నెలలు పొడిగించినట్లు చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు పి.గోవిందయ్య ఒకప్రకటనలో తెలిపారు.ఇప్పటివరకు అనధికార పర్సన్ ఇంచార్జిగా ఉన్నటువంటి చేనేత /సిల్క్/ ఉన్ని సహకార సంఘాలకు పదవీకాలం మరోఆరు నెలలు అనగా 10, ఫిబ్రవరి 2025 నుండి 9,ఆగస్టు 2025 వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందని ఆయన తెలిపారు. మళ్లీ ఎన్నికలు జరిగే వరకు ఈ కమిటీలు తెలంగాణ సహకార సంఘం చట్టం 1964 ప్రకారం పని చేస్తాయని సూచించారు, జోగులాంబ గద్వాలలో 17 సంఘాలు వనపర్తి జిల్లాలో 9 సంఘాలు నాగర్‌కర్నూల్ లో 4 సంఘాలు మొత్తం30 చేనేత/ సిల్క్/ఉన్ని సహకార సంఘాలు మరో 6 నెలలు పాటు పదవీకాలంలో ఉండనున్నట్లు ఆయన తెలియజేశారు.

నేడు అమరచింతకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

అమరచింత, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేడు అమరచింతకు రానున్నట్టు సిపిఎం మండల కార్యదర్శి, జిఎస్ గోపి శనివారం తెలిపారు. అమరచింత పట్టణానికి చెందిన జాన్ వెస్లీ సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా అమరచింత పట్టణంలోని ఆదివారం సాయంత్రం జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల గేటు ముందర అభినందన సభ ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగాఎన్నికై తొలిసారిగా అమరచింత పట్టణానికి వస్తున్న సందర్భంగా సిపిఎం శ్రేణులు పట్టణంలో బ్యానర్లు, తోరణాలు, ఫ్లెక్సీలు భారీగా ఏర్పాటు చేస్తున్నారు.

మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

మద్దూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మధ్యాహ్న భోజన పథకం బిల్లులు వెంటనే చెల్లించాలని శనివారం రోజు కోస్గి ఎంఈఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం కోస్గి కంప్యూటర్ ఆపరేటర్ నవీన్ కుమార్‌కు మెమోరండం అందజేశారు.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటీ.నర్సిములు, తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిడి.నర్సిములు మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెల నుండి నేటి వరకు ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల మెనుబిల్లులు, గౌరవ వేతనాలు ఎగ్గు బిల్లులుపెండింగ్లో ఉన్నాయివాటిని వెంటనే చెల్లించాలని కోరారు.

బంగారు మైసమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామం రాఘవేంద్ర నగర్ కాలనీలో బంగారు మైసమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద్భంగా ఆలయ కమిటీ సభ్

అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట

శ్రీకృష్ణ ఆలయ ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు

కొత్తకోట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : కొత్తకోట పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణ దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిలు హాజరై పూజలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గొల్లబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కృష్ణారెడ్డి, బోయోజ్, మిషేక్, బిచుపల్లి, మాజీ వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పిటిసి సభ్యులు పి.విశ్వేశ్వర్, మాజీ ఎంపీపీ మౌనిక మల్లేష్, ఆలయ పూజారి గోపిస్వామి, కానాయపల్లి మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్, ప్రవీణయ్య, సత్యం యాదవ్, బాల కొండయ్య యాదవ్, ప్రేమ దానం, రాములు యాదవ్, వడ్డే శ్రీనివాసులు, కృష్ణయ్య యాదవ్ ,బాలయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

18న ప్రజావాణి మరియు మండల సామాజిక తనిఖీ

ఇటిక్యాల. ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ఈనెల 18 మంగళవారం నాడు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ మండల ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్ తెలిపారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో 2023 ఏప్రిల్ నెల నుండి 2024 మార్చి నెల వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల కింద రూ.3 కోట్ల 59 లక్షల 58 వేల 510 వివిధ పనులు కూలీలు చేపట్టారని చేపట్టిన పనులను గ్రామాలలో ఈనెల 11 నుండి సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో గ్రామాలలోకి వెళ్లి పర్యటించి పర్యవేక్షిస్తున్నారని చేపట్టిన పనులపై చివరి రోజు గ్రామ సభ ఏర్పాటు చేసి అందులో వివరిస్తారని అనంతరం 18వ తేదీ మంగళవారం నాడు మండల కేంద్రంలో సామాజిక తనికి మండల ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి గ్రామాలలోని ప్రజలు. ఉపాధి కూలీలు. మేటీలు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరు కావాలని ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్ తెలిపారు.

పిల్లలను ఇటుక బట్టీలలో పనులు చేయించరాదు

లింగాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: చదువుకోవాల్సిన పిల్లల చేత పనులు చేయిస్తే చట్టరీత్యా నేరమని కోనేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల పరిధిలోని మాగ్దూంపూర్ సమీపంలోని ఇటుక బట్టీల వద్ద పనులు చేస్తున్న పిల్లల వద్ద వెళ్ళి కోనేరు సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మాగ్దంపూర్ సమీపంలోని ఇటుక బట్టీల వద్ద గద్వాల జిల్లాకు చెందిన ఓ మైనరు బాలిక పనులు చేస్తుండగా, ఇటుక బట్టీల యాజమాన్యానికి, పిల్లల తల్లి తండ్రులకు అవగాహన కల్పిస్తూ,మైనరు బాలిక చేత పనులు చేయిస్తే బాల కార్మిక చట్ట ప్రకారం నేరమని అన్నారు.

నిర్లక్యంతో వాహన డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

◆ ఓవర్ లోడ్ ప్యాసింజర్ వాహనాలపై కేసులు నమోదు

గద్వాల టౌన్, ఫిబ్రవరి15, ప్రభాతవార్త: క్యపాసిటికి మించి ఎక్కువ మందిని ప్యాసింజర్ ఎక్కించుకున్న వాహణలపై ఆర్‌టిఓ అధికారులు కేసులు నమోదు చేశారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా జోగుళాంబ గద్వాల జిల్లా ఆర్‌టిఓ కృష్ణారెడ్డి శనివారము కేటిదొడ్డి మండల సమీపంలో గల రహదారిలో పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా అధిక బరువుతో క్యపాసిటికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వెళుతున్న ఐదు వాహనాలపై కేసులు నమోదు చేశారు. ప్రమాదల భారిన పడకుండా వాహన డ్రైవర్లు వాహన డ్రైవింగ్ నియమ నిబంధనలు పాటించాలని ఆర్‌టిఓ సూచించారు.నిర్లక్యంతో వాహన డ్రైవింగ్ చేస్తేకఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి డ్రైవరు ప్రయాణికులను క్షేమంగా గమ్యం చేర్చాలని, అలాగే డ్రైవర్లు తమ కుటుంబాన్నీ ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో నడుపరాదని, డ్రైవింగ్ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఓ సిబ్బంది పాల్గొన్నారు.

నంది వడ్డేమాన్‌ను సందర్శించిన విద్యార్థులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: నంది వడ్డేమాన్ గ్రామాన్ని శనివారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సందర్శించారు. క్రీ.శ.12, 13 శతాబ్దాల్లో కాకతీయ సామంతులైన గోన వంశీయులకు వర్ధమానపురం రాజధానిగా విలసిల్లిందని నందీశ్వర శనేశ్వర ఆలయం ప్రధానార్చకులు గవ్వమటం విశ్వనాథ శాస్త్రి తెలిపారు. రంగనాథ రామాయణం రాసిన గోన బుద్ధారెడ్డి, గోన గన్నారెడ్డి, గోన విఠల్‌రెడ్డిలు ఈ గ్రామం వారేనని పేర్కొన్నారు. జైనమత కేంద్రంగా వర్ధమాన మహావీరుడి ఆలయంఉన్నందున ఈ ఊరికి ఆపేరువచ్చిందని వివరించారు. అయితే కాలక్రమంలో ఆ ఊరుపేరు నంది వడ్డేమాన్ మారి ఉంటుందని అభిప్రాయపడ్డారు. గ్రామంలోని ఆలయాలు అద్భుత నిర్మాణ కౌశలంతో అబ్బురపడేలా రూపుదిద్దుకుని అలరిస్తు న్నాయి చెప్పారు. కానీ, చాలా ఆలయాలు తీవ్ర నిరాదరణకు గురై జీర్ణావస్థకు చేరుకున్నాయి అన్నారు.వాటికి పూర్వవైభవంతెచ్చే దిశగాగ్రామస్తులు ఇటీవలే కృషి చేస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ ధర్మ,అధ్యాపక బృందం, విద్యార్థులబృందం,ఆలయ కమిటీ సభ్యులు,రాజేష్ ప్రభాకర్,పుల్లయ్య,వీర శేఖర్,ఆలయఆర్చకులు గవ్వమఠంశాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

అయోధ్యలో శ్రీఆంజనేయ భజన మండలి సభ్యులు

చిన్న చింతకుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మండలంలోని లాల్‌కోట గ్రామ శ్రీ ఆంజనేయ భజన మండలి సభ్యులు అయోధ్యలోని బాలరాముని దర్శించుకుని భజన కీర్తనలు ఆలపించారు. ప్రయాగ్ రాజ్‌లోని మహా కుంభమేళాలో పాల్గొని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం అయోధ్య బాలరాముని దర్శించుకుని భజన కీర్తనలను ఆలపించారు. అయోధ్యలోని శ్రీ బాల రాముని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని శ్రీ ఆంజనేయ భక్త మండల సభ్యులు తెలిపారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

చిన్నచింతకుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శని వారం వనపర్తి జిల్లాలో నిర్వ హించిన జిల్లా స్థాయి పోటీలలో అల్లీపూర్ గ్రామానికి చెందిన నందిని అండర్ 14 విభాగంలో 60లీ,లాంగ్ జంప్, హైజంప్ (ట్రయతలోన్ ఎ గ్రూప్)లో పాల్గొ ని మొదటి స్థానంలో గెలుపొంది బంగారు పతకం సాధిం చారు. మరో క్రీడాకారిణి టి అలేఖ్య అండర్ 16 విభాగంలో జావెలెన్ త్రో మరియు డిస్కస్ త్రో లో పాల్గొని మొదటి స్థానంలో గెలుపొంది బంగారు పతకం సాధించారు. ఈ నెల 18,19వ తేదీలలో హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ మైదానంలో జరిగే 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఇరువురి క్రీడాకారులు ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన అథ్లెటిక్స్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక ఎంపిక కావడం పై మాజీ సర్పంచ్ రఘువర్ధన్ గౌడ్, మాజీ ఉప్ప సర్పంచ్ విష్ణుమూర్తి,అథ్లెటిక్స్ సీనియర్ క్రీడాకారుడు నవీన్,కబడ్డీ కోచ్ మల్లేష్,మినీ ఇండోర్ స్టేడియం జూనియర్ అసిస్టెంట్ నరేష్ తో పాటు గ్రామస్థులు, యువకులు తోటి క్రీడాకారులు, శుభాకాంక్షలు తెలిపారు .భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి అంటు రాష్ట్రానికి ఇటు దేశానికి మంచి పేరు తీసుకురావాలని అల్లీపూర్ గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

సీసీకుంట నూతన ఎస్సైగా రామ్‌లాల్ నాయక్

చిన్నచింతకుంట, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: చిన్నచింతకుంట నూతన ఎస్సైగా రామ్‌లాల్ నాయక్ శనివారం నూతన ఎస్సైగా బాధ్యతలను చేపట్టారు. ఈయన నారాయణపేట జిల్లా పోలీసు విభాగంలో విఆర్‌లో ఉంటూ బదిలీపై సీసీ కుంట ఎస్సైగా రావడం జరిగింది. ఇంతకుముందు ఎస్సైగా పనిచేసిన ఆర్. శేఖర్ నారాయణపేటలోని పోలీసు విభాగంలో విఆర్‌కు బదిలీపై వెళ్లారు .మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకై అంకితభావంతో పని చేస్తానని నూతన ఎస్సై తెలిపారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం : మక్తల్ ఎమ్మెల్యే

మక్తల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని, రానున్న నాలుగేళ్లలో సంపూర్ణ ప్రగతి దిశగా గ్రామాలు పయనించాలని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ మండలంలోని మంతన్ గోడ్, గోలపల్లి గ్రామాల్లో శనివారం సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అంతకుముందు మండలంలోని మాదన్ పల్లి, టేకులపల్లి, గుర్లపల్లి గ్రామాల్లో రేషన్ షాప్, సబ్ డిపోలను ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు సరుకులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తాసిల్దార్ పుష్పలత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాము, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, నాయకులు కృష్ణ గౌడ్, కృష్ణ ముదిరాజ్, సూర్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దమ్ముంటే తండ్రి, కొడుకు, బావ ముగ్గురు..

రాజీనామా చేసి మళ్ళీ గెలవండి

■ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని దివాలా తీయించారు
■ అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు
■ సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా
■ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన కేసిఆర్ కుటుంబ సభ్యులు నేడు గ్రామ గ్రామాన హరికథలు చెప్తే నమ్మేవారు ఎవరూ లేరని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసాప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతాఇళ్ల నిర్మాణం చేపట్టుకోవచ్చునని, సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని రాజీనామాచేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే తండ్రి ,కొడుకు, బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ పోటీచేస్తే డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. అధికారం కోల్పోయిన నాయకులు గ్రామాల మీద పడి అబద్ధాలు ప్రచారం చేస్తూ తిరుగుతున్నారని అటువంటి వారిని ఎవరు నమ్మరాదని ఎమ్మెల్యే సూచించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం, వనపర్తి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెప్పులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ పటిష్టంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

200 కోట్ల ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం : వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

విద్యార్థులకు దుస్తులు, విద్యాభ్యాస ఉపకరణాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించాలన్న ఉద్దేశంతో ముందుకెళ్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురం పాఠశాలలో శనివారం 200 కోట్ల రూపాయలతో శ్రీనివాసపురంలోయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులకు, ఏకరూప దుస్తులు, విద్యాభ్యాస ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలోని పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. రానున్న కాలంలో వనపర్తి జిల్లాలో శ్రీనివాసపురానికి ప్రత్యేక గుర్తింపు వస్తుందని జిల్లా మహిళా సమైక్య భవనం సైతం శ్రీనివాసపురం లోనే నిర్మిస్తున్నామని తెలిపారు. శ్రీనివాసపురంపాఠశాలను అన్ని రకాలుగాఅభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా సహకరిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను విద్యాభ్యాసన ఉపకరణాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాభ్యాసన ఉపకరణాలు వితరణ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మాల రాములు అభినందించారు. విద్యాభ్యాసన ఉపకరణాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ విధంగా దాతలు ముందుకు వచ్చి పాఠశాల బలోపేతం కోసం పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, న్యాయవాది తిరుపతయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ విద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని నిరుపేద జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు

◆ జాగా ఉన్నవారికి రూ.5 లక్షల ఆర్థిక సాయం
◆ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న జర్నలిస్టులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ఇల్లు లేని నిరుపేద జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లపథకాన్ని అమలు చేస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.మీడియా ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం పేర్కొన్నారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగాపాత్రికేయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో ఇంటి జాగా ఉన్నవారికి ప్రాధాన్యతనిస్తూ తక్షణమే రూ.ఐదు లక్షల పథకం కింద ఇంటి నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరు సోదర భావంతో ఉన్నారని ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో సైతం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.మున్సిపాల్టీగా ఉన్న మహబూబ్‌నగర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో మున్సిపల్ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందిందని ఆయన చెప్పారు . అందుకుమన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. మనందరం కలిసి మహబూబ్‌నగర్‌ను హైదరాబాద్ అంత అభివృద్ధి చేసుకుందామన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు తెచ్చుకొని త్వరితగతిన మహబూబ్ నగర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని ఆయన పునరుద్ఘాటించారు.తన పరిధిలో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరిస్తానని, మిగతావి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేనుగజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మనం దిన పత్రిక వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఐజెయు జిల్లాఅధ్యక్షుడు జెమిని శేఖర్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీనియర్ జర్నలిస్టులు పవన్, విజయరాజు, భాస్కరరావు, రఫీ,అలీమ్,విద్యాసాగర్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్,పేట వెంకటయ్య,కె.రవీందర్,సతీష్‌రెడ్డి, శ్రీను,రామకృష్ణ, గోకులం వెంకటేష్, రవి, మాణిక్‌రావు, ప్రభులింగం పాల్గొన్నారు.

వైభవంగా కొనసాగుతున్న రాజావలి ఉర్సు ఉత్సవాలు

రాజవాలి దర్గాకు చాదర్ ఊరేగింపుగా తీసుకెళుతున్న పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశవ్ నాగరాజు గౌడ్

అమరచింత, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కేంద్రంలో హజరత్ సయ్యద్ షా రాజవాలి దర్గా ఉర్సు ఉత్సవాలు, ప్రజలు భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవముగా జరుపుకుంటున్నారు. పట్టణంలో జరుగుతున్న రాజవాలి ఉత్సాహాలు సందర్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి దర్గాను ప్రత్యేకంగా దర్శించుకుని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే హజరత్ సయ్యద్ షా రాజవాలి దర్గాకు పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ పట్టణంలోని శ్రీకృష్ణనగర్ నుండి వెండితో తయారుచేసిన దర్గాను చాదర్ ను నెత్తి మీద పెట్టుకొని దర్గా వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా కొనసాగింది. కుల మతాలకతీతంగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో దర్గాకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం రాజవాలి దర్గా ముగింపు ఉత్సవాల సందర్భంగాఆల్ ఇండియా కృష్ణ మహేష్ బాబు సంఘం అధ్యక్షుడు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదానంతో పాటు పలువురు సినీ యాక్టర్లు రానున్నట్లు నిర్వాహకులు ఖాజా హుస్సేన్, రఫీ, కాసిం తెలిపారు.

దర్గాను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే శ్రీహరి

ప్రతి విద్యార్థికి ఆపార్డ్ ఐడిని క్రియేట్ చేయాలి

హెచ్ఎంలతో మాట్లాడుతున్న ఎంఈఓ అమీర్ పాషా

ఇటిక్యాల, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: ఉమ్మడి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆపార్డ్ ఐడిని క్రియేట్ చేయాలని ఇందులో ప్రైవేట్ పాఠశాలలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయని కచ్చితంగా ప్రతి విద్యార్థికి ఆపార్డ్ ఐడిని క్రియేట్ చేయాల్సిందేనని ఎంఈఓలు అమీర్ పాష, వెంకటేశ్వర్లు ప్రధానోపాధ్యాయులను, ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గురుకులాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యార్థులకు చెందిన ఆపార్డ్‌ఐడి క్రియేటొపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల వారీగా ఆపార్ ఐడి క్రియేట్ పై వివరాలను అడిగి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని టెక్నికల్ సమస్యలు ఉన్నట్లయితే సిబ్బందితో నివృత్తి చేసుకొని 100 పూర్తి చేసే విధంగా చూసుకోవాలని ప్రైవేట్ పాఠశాలలుఇందులో వెనుకబడి ఉన్నాయని ప్రిన్సిపాల్‌లు బాధ్యత తీసుకొని త్వరగా విద్యార్థులకు ఆపార్ ఐడిని క్రియేట్ చేయాలని ఎంఈఓ లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిఖాజా, హనుమంతు, రాణెమ్మ, మద్దిలేటి, శ్రీనివాసులు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు తదితరులు పాల్గొన్నారు.

మరో అవకాశం

◆ నేటి నుంచి ఈనెల 28 వరకు కులగణన ఆర్థిక సామాజిక సర్వే
◆ సద్వినియోగం చేసుకోవాలి : జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి

జడ్చర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: కులగణన సర్వే(ఎస్ఇఇఇపిసి) లో పాల్గొనని వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోక అవకాశం కల్పించిందని జడ్చర్ల కమిషనర్ లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు పూర్తి వివరాలతో ఈనెల 16 నుంచి 28 వరకు జడ్చర్ల మునిసిపాలిటీ లోని ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో దరఖాస్తు చేసుకోలేని వారు, సమయానికి గ్రామంలో వార్డుల్లో అందుబాటులో లేనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విహారయాత్రకు వెళ్లిన మాడల్ పాఠశాల విద్యార్థులు

వెల్దండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ప్రత్యేక బస్సులో శనివారం నాగార్జునసాగర్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ తరగతి గదులు నాలుగు గోడలకు మాత్రమే పరిమితం కాదనే ఉద్దేశంతో విజ్ఞాన విహారయాత్రను చేపట్టామని, ఇందులో భాగంగా నాగార్జునసాగర్ బుద్ధవనం జలవిహారము ఎత్తిపోతల పర్యాటక క్షేత్ర చారిత్రాత్మక అంశాలు విద్యార్థులను మంత్రముగ్ధుల్ని చేస్తాయన్నారు. విహారయాత్ర చక్కటి అనుభూతి ఆలోచనలు విద్యార్థుల ఆనందాన్ని వ్యక్తపరచడం ఉపాధ్యాయులకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు..

మహిళా సంఘాల ఏర్పాటు నిరంతర ప్రక్రియ

వెల్దండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: జిల్లాలో 20 మండలాల గాను 25 గ్రామ సమైక్య ఉన్నాయని, 13176 మహిళా సంఘాలు ఉన్నాయని డీపీఎంఐబి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం ఈశ్వర్ మండల సమైక్య అధ్యక్షరాలు భారతితో కలిసి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా సంఘాల ఏర్పాటు నిరంతర ప్రక్రియను సంఘంలో సభ్యులు కానీ మహిళలు నూతన సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని సెంట్రల్‌లో కాస్‌లో చేరిన సంఘానికి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక రుణాలు అందుతాయని, సెంట్రల్ బెనిఫిట్స్ రావాలంటే లోకో సంఘంలో చేరి ఉండాలన్నారు. ఇప్పటికీ జిల్లాలో లోకోస్లో చేరిన సంఘ

షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఎలక్ట్రికల్ షాప్

◆సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి

పెబ్బేరు, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో ఓ ఎలక్ట్రికల్ షాపు పూర్తిగా దగ్ధమైన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో జరిగింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకరాం శుక్రవారం అర్ధరాత్రి తెల్లవారితే శనివారం ఒంటి గంట సమయంలో పెబ్బేరు ఏఎంసీ ఛైర్పర్సన్ ప్రమోదిని కుమారుడు యుగంధర్ రెడ్డికి చెందిన ఎలక్ట్రికల్ షాపులో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి పొగలు వస్తుండటంతో షాపు ఎదురుగా పుచ్చకాయలు అమ్మేవారు నిద్రిస్తున్న సమయంలో కాలుతున్న వాసన వచ్చి లేచి చూశారు. షాపులో నుంచి పొగలు వస్తుండటంతో ఓనర్లకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చారు. వెంటనే ఓనర్లు ఫైరింజన్‌కు సమాచారం ఇవ్వగా వారు వెంటనే అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు. కాని అప్పటికే షాపులో ఉన్న ఎలక్ట్రికల్ వస్తువులు, పీవీసీ పైపులు,తదితర సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. షాపు వెనకాలే ఓనర్ ఫ్యామిలీ ఉండటంతో యుగంధర్ రెడ్డి స్థానికుల సహకారంతో నిచ్చెన సాయంతో వారిని బయటికి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బంది సమయానికి రావడంతో మంటల వ్యాప్తికి అడ్డుకట్ట పడింది. లేదంటే పక్కనున్న షాపులకు కూడా మంటలు వ్యాపించి భారీ ఆస్తి నష్టం జరిగేది. మొత్తం భవనమే కూలి పడేది. షాపులో శ్లాబుతో సహా పిల్లర్లు, పక్క గోడలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ ఘటనతో షాపు ఓనరు దిగ్భ్రాంతికి గురయ్యారు. 3 రోజుల క్రితమే షాపులో కొత్త స్టాకు పెట్టినట్లు తెలిపారు. సుమారు రూ. 35 లక్షల నుంచి రూ.40 లక్షల దాకా నష్టం వాటిల్లి ఉంటుందని అంచనా వేశారు. ఘటన గురించి తెలుసుకున్న స్టేట్ ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వ పరంగా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ విషయమై పోలీసులను సంప్రదించగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

గిరిజన తండాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ధన్వాడ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ధన్వాడ మండలంలోని బుడ్డమర్రి తండాను ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి సందర్శించారు.ఆమె మాట్లాడుతు గిరిజన తండాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు.శనివారం బుడ్డమరి తండాలో సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ జయంతిని గిరిజనులు జరుపుకోవడం అభినందనీయమన్నారు.గిరిజనుల అభ్యున్నతికికృషి చేసిన సేవాలాల్ ను గిరిజనులు ఎప్పటికీ మరువలేరన్నారు. గిరిజన సంప్రదాయ దుస్తులను ధరించి వారితో నృత్యాలు చేశారు.

స్థాయి తెలుసుకుని మాట్లాడు..

లేదంటే కేసీఆర్‌కు పట్టిన గతి మీకు తప్పదు : మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి తెలుసుకుని మాట్లాడాలని లేకపోతే కేసీఆర్ కు పట్టిన గతి తప్పదని బిజెపి లీగల్ సెల్ కన్వీనర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో హెచ్చరించారు. స్థాయి మరిచి రేవంత్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కులాన్ని ప్రశ్నించడం ఆయన అవివేకమే అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డిప్రెషన్‌లో సిఎం ఏమి మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రధాని కులాన్ని ప్రశ్నించే ముందు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీది ఏ మతం, ఏ కులమో ముందు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్ రెడ్డి హామీల అమలులోవిఫలమై ఏమితోచక ప్రజల దృష్టిని మరలించేందుకే ప్రధానిని విమర్శిస్తున్నారని అన్నారు. కుల గణన సరిగ్గా ఉంటే మళ్ళీ ఎందుకు సర్వే చేయాలని అంటున్నారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోకాంగ్రెస్‌ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహిం చేందుకు భయపడుతున్నదని పేర్కొన్నారు.ఇచ్చిన హామీలు అమలుచేయకపోవడంతో ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత రావడంతో ఎన్నికలు నిర్వహిస్తే ఒడిపోతామన్న భయంతో బిసి కులగణన పేరుతో ఎన్నికల వాయిదాకు కుట్ర పన్నిందని అన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శిం చారు. ఒకసారి బిసి కులగణన చేసినప్పుడు తప్పుల తడకగా చేయడం ప్రభుత్వ తప్పిదం కాదా లేక ఎన్నికలు ఎదుర్కొనే దమ్ములేక మళ్ళీ గణన చేపడతామనడం ఎంతవరకు సమంజసం అన్నారు. మొదట చేపట్టిన గణనలోముస్లిం మైనార్టీల సంఖ్య ఎలాతగ్గిందని, క్రైస్తవులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు.దీనిని బట్టి చూస్తేఈ ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు భయపడుతున్నదని తేటతెల్లం అవుతున్నదని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్‌కు పరాభవం తప్పదని హెచ్చరించారు.

ప్రారంభమైన తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

అయిజ, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: పట్టణంలోని వెలసిన శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పట్టణంలోని స్వామి వారి పూజారి ఇంటి నుంచి ఉత్సవ మూర్తి విగ్రహాన్ని అంగరంగ వైభవంగా పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. ఇందులో భాగంగా చిన్నారుల చేత కలశములు, వివిధ వేషధారణలతో కళాకారులు ఆటల పాటలతో అందరినీ అలరించారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్

భూత్పూర్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని ముత్యాలంపల్లిలో శనివారం జరిగిన వ్యాపారవేత్త వెంకటనరసయ్య కూతురు వివాహ వేడుకలకు మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హాజరై నూతన వధూ వరుల్ని ఆశీర్వదించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ అశోక్‌గౌడ్,ఎండిఖదీర్,సత్తూర్ సదానంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివస్వాముల ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

భూత్పూర్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త : భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో శనివారం గ్రామానికి చెందిన శివదీక్షాస్వాములు అంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ప్రత్యేక అర్చనతో మాజీ ఎమ్మెల్యే ఆలను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్డందొడ్డి కి11కేవీ సబ్ స్టేషన్ మంజూరు

ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్థులు

గద్వాల, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: ధరూరు మండలంలోని గుడ్డందొడ్డి గ్రామంలో 11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రభుత్వంతో మాట్లాడి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేయించినందుకు గద్వాల శాసనసభ్యులు బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డికి మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, ప్రత్యేక కృజ్ఞతలు తెలిపారు. నెట్టెంపాడు ప్రాజెక్టులో భాగంగా గుడ్డందొడ్డి గ్రామంలో రిజర్వాయర్ పంప్ హౌస్ లు ఐడీ ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఎప్పటి నుంచో సబ్ స్టేషన్ కావాలని రైతుల కోరిక ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే, సహకారంతో గుడ్డందొడ్డి గ్రామానికి 11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు కావడంతో ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. సబ్ స్టేషన్ కు సుమారు రు. 260.87 లక్షల నిధులు సైతం విడుదల చేశారు. గుడ్డందొడ్డి గ్రామస్తులు, రిజర్వాయర్ రైతులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, విద్యుత్ శాఖ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, ఎమ్మెల్యే క్రిష్ణ మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

భగవద్గీత ద్వారానే సత్యం ధర్మం నీతి నిజాయితీ తెలుసుకున్నాం

భగవద్గీత పారాయణ కర్త రవీందర్ నాథ్

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో రెండు నెలల క్రితం ప్రారంభమైన భగవద్గీత పారాయణం శనివారంతో ముగించారు. ముగింపు కార్యక్రమానికి దామరగిద్ద రవీందర్ నాథ్ హాజరై మాట్లాడుతూ భగవద్గీతలోని ప్రతి అధ్యాయంలోని ప్రతి శ్లోకం మానవుని జీవన మనుగడకు సంబంధించిన ఎన్నో విషయాలు ఉన్నాయని సత్యం, ధర్మం, నీతి నిజాయితీ వంటి ఎన్నో భగవద్గీత ద్వారా తెలుసుకున్నామన్నారు.

ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

కల్వకుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ సామాజిక సంస్కరణలకు ఆధ్యుడని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శివరాం పేర్కొన్నారు.శనివారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరాం, డాక్టర్ యశోద భాయ్‌లు మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ పురుషుడిగా సేవాలాల్‌ను కొనియాడారు. బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారన్నారు.బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని పేర్కొంటూ సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారనీ పేర్కొంటూ ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం మొదలైనవి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జర్పుల రమేష్‌నాయక్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మహిపాల్‌నాయక్, శంకర్‌నాయక్, రామచంద్రుడు, శంకర్ నాయక్, శ్రీనివాస్‌నాయక్, రామునాయక్, గిరిజన నాయకులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో: గిరిజన ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్స్ రామునాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొని సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం అయినటువంటి సేవాలాల్ మహారాజ్ హిందూధర్మం గొప్పతనంబంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగాగిరిజనులు భావిస్తారని, మనిషికి సహాయం చేసి, ప్రతిఫలం ఆశించొద్దని సేవాలాల్ మహారాజ్ అన్నారని తెలిపారు. మహరాజ్ చూపించిన మంచి మార్గంలో నడవడానికి బంజారాలు ముందు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో కాటన్ మిల్ అధ్యక్షులు సూర్యప్రకాశ్‌రావు, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మాజీ వైస్ చైర్మన్ షాహెద్, నాయకులు మనోహర్‌రెడ్డి, భవాండ్ల మధు, బొజిరెడ్డి, నూనె శ్రీను, సైదులుగౌడ్, మాధవ రెడ్డి, ముజ్జు,జంగయ్య, గోపాల్, వహిద్, ప్రశాంత్‌రెడ్డి, మూర్తి, మల్లేష్, సత్యనారాయణ,పర్వతాలు, గోపాల్ నాయక్, గుండ్యనాయక్, నిశాంత్‌నాయక్,కుభ్యనాయక్, హన్మంత్‌నాయక్, రంజిత్ నాయక్, పాండునాయక్, గిరిజన నాయకులు, యువకులు పాల్గొన్నారు.

వెల్దండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని గిరిజన భవనంలో శనివారం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చూపిన మార్గంలో మనమందరం నడుద్దామని జయంతి సందర్భంగా ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించాలని సేవాలాల్ మహారాజ్ సేవలనుకొనియాడారు. కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు పంతుల నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్,ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ పి.దేవేందర్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులునాయక్, హరికిషన్ నాయక్,కాడురామ్‌నాయక్, హనుమంతునాయక్, అరుణ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రవీందర్‌నాయక్, రఘునాయక్, శ్రీనునాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

మద్దూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మద్దూరు పట్టణ కేంద్రంలో సేవాలాల్ జయంతిని శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి సేవాలాల్ సభ్యులు తీసిన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచర్ల గోపాల్,మాజీ ఏఎంసీ చైర్మన్ వీరారెడ్డి, నెల్లి రాములు, సేవాలాల్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : సంత్ సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నిల్యానాయక్ బంజారా నాయకుల ఆధ్వర్యంలో బంజారా గిరిజన సమాజానికి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నవాబుపేట మండల కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. డీజే పాటలతో యువతి యువకులు ఉత్సాహంతో చిందులేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరై సేవాలాల్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని బంజారా నాయకులకూ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జయంతి సందర్భంగా సేవాలాల్‌ను స్మరించుకుంటూ సేవాలాల్‌మహారాజ్ సమాజ సేవకు, సామాజిక సమానత్వానికి చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కొనియాడారు. బంజారా తెగల అభివృద్ధి,హక్కుల పరిరక్షణ కోసం ఆయన పాటుపడటంఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బంజారా సమాజం ఐక్యంగా ఉంటూ, విద్యా,ఉపాధి రంగాల్లో మరింత పురోగమించాలని నామ ఆకాంక్షించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు.సేవాలాల్ మహారాజ్ తనజీవితాన్ని తండాల్లోని,మూఢనమ్మకాలను,సామాజిక అన్యాయాలను ఎదిరించి, నిరక్షరాస్యతను తగ్గించేందుకు,ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఉద్యమంలా కృషి చేశారు.సేవే తన లక్ష్యంగా సత్యం, సమానత్వం తన ఆయుధాలుగా నమ్మి, కేవలం మాటల్లోకాకుండా ప్రతి కార్యాన్ని ఆచరణలోపెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య ఏఎంసి చైర్మన్ హరి లింగం వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ నీలకంఠం కాంగ్రెస్ నాయకులు బంక వెంకటయ్య, ఖాజా మైనుద్దీన్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్, రాష్ట్ర ఆదివాసీ నాయకులు అజయ్, ఎస్టీ సెల్ నాయకులు సంతోష్ నాయక్ ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు సంతోష్ నాయక్, ఉపాధ్యక్షులు కాట్రావత్ శంకర్ నాయక్, మంగ్య నాయక్, గోపాల్ నాయక్ తదితర కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు బంజారా యువతీ యువకులు పాల్గొన్నారు.

గద్వాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : బంజారాల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఈ డీకే. బంగ్లాలో పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంజారా సమాజానికి చెందిన ప్రముఖ సాంఘిక సంస్కర్త, ఆధ్యాత్మిక నాయకుడు అతను ఫిబ్రవరి 15, 1739 న కర్ణాటకలోని సుర్గొండం కొప్పలో జన్మించాడన్నారు. సేవాలాల్ మహారాజ్ భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో వ్యాపించి ఉన్న సంచార సమూహం అయిన బంజారా సమాజం చేత ఎంతో గౌరవించబడతారన్నారు.అతను సమాజంలో ప్రబలంగా ఉన్న సాంఘిక, సంస్కరణలు తీసుకురావడంలో మూఢ నమ్మకాలు, కాలం చెల్లిన ఆచారాలను నిర్మూలించడంలో కీలక పాత్ర పోషించాడన్నారు. విద్య, పరిశుభ్రత సాధారణ జీవితం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారన్నారు. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజ హక్కుల కోసం కూడా వాదించారని ఆమె అన్నారు.వారిని ప్రధానస్రవంతి సమాజంలోకి అనుసంధానం చేయడానికి కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ ,అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థిబలిగేరా శివారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు బండల వెంకట రాములు, దేవదాస్, అనిల్, ఢిల్లీవాల క్రిష్ణ, మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఆత్మకూరు ఫిబ్రవరి15 ప్రభాతవార్త: గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ సమాజ శ్రేయస్సు కోసం చూపిన మార్గం ఆదర్శనీయమైనదని ఆత్మకూరు మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ అన్నారు. సంత్ సేవాలాల్ మహానీయుడి జయంతిని పురస్కరించుకొని శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణపూర్ గ్రామ సమీపంలో గల గిరిజన తండాలో సంత సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సమాజ మార్పు కోసం పరితపించిన సంత్ సేవాలాల్ మహర్షి ఒక్క గిరిజనులకే కాకుండా యావత్ భారతదేశానికి దిక్సూచిగా మారాడని పలువురు కొనియాడారు. అంతకుముందుగా సంత్ సేవాలాల్‌చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ఉద్యోగస్తులకు సెలవు ప్రకటించడానికి వారు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన నాయకులు రామకృష్ణ ,షరీఫ్ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

బిజినేపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపి వారికి బాట చూపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ అన్నారు. గంగారం పెద్దతండాలో నిర్మిస్తున్న ఆలయం వద్ద సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. గంగనమోని కిరణ్ మాట్లాడుతూ భారతదేశ ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. వీరుడిగా, సంఘ సంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజలహృదయాల్లో సజీవంగా నిలిచిపోతారన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయ పద్ధతిలో కిరణ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమానికి పెద్దతాండ మాజీ సర్పంచ్ మంగ్లీ, మాజీ ఎంపీటీసీలు లక్ష్మి గోపి నాయక్, హాలియా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ దీప్లా నాయక్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాల్య నాయక్, రాంచందర్ నాయక్ ,రాము నాయక్, రెడ్యానాయక్, బద్యనాయకు, పాండు నాయక్, మన్య నాయక్, గోపాల్ నాయక్, రవి నాయక్, శంకర్ నాయక్, పాండు నాయక్, బిజినపల్లి అనిల్ గౌడ్, మంగనూరు సత్యం, ఎండి జాంగిర్, బోట్కా చంద్రశేఖర్ గడ్డపార శివ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా గిరిజనులు తమ ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ 286వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు,సభ్యులు గిరిజన సంఘాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు.డీజేలతో సేవాలాల్‌ను స్తుతించే గీతాలాపనులతో బాణా పేలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.పెద్దతండా సేవాలల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులుహరియానాయక్,రాము నాయక్,రవి నాయక్,బాలకోటి నాయక్,అంజనేయులు నాయక్,బీక్యానాయక్,లాలా నాయక్‌లతో పాటు బీఆర్ఎస్‌నాయకులు టిమురళిధర్‌గౌడ్,మేకలసత్య నారాయణ,మొహ్మద్ సాధిక్,గడ్డంరాములుతోపాటు భూత్పూర్ మండల స్పెషలాఫీర్ వేణుగోపాల్‌తో ఇతర అధికారులు.పలు తండాలకు చెందిన గిరిజన యువకులు,నాయకులు,గిరిజనులు పాల్గొన్నారు.

సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

సేవాలాల్ మహారాజ్ ఆశ్శీస్సులతో ముందుకు..

◆మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

◆ వైభవంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

◆అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

◆పాల్గొన్న కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశ్శీస్సులతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ పట్టణంలోని అయ్యప్ప కొండపై కొలువైన సేవాలాల్ మరియమ్మ యాడి ఆలయం ఆవరణలో జరిగిన బోగ్ బండార్ కార్యక్రమానికి కలెక్టర్ విజయేంద్ర బోయి ఎస్పీ జానకితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సంత్ సేవాలాల్ మహారాజ్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తరువాత ప్రతి తాండాకు బిటి రోడ్డు వేయాలనే సంకల్పం తీసుకున్నారని, అందులో భాగంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని హన్వాడ, మహబూబ్ నగర్‌లో ఉన్న తాండాలలో బిటి రోడ్డు పనులకు 5 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రానున్న నాలుగు సంవత్సరాలలో ప్రతి తాండా కు బిటి రోడ్ వేస్తామని ఆయన స్పష్టం చేశారు. బంజారా లిపి గోర్ గోలి ఉందని తెలిసిందని, ముందుగా పెద్ద బాలశిక్ష తయారు చేయించి మీ పిల్లలకు నేర్పించాలని,అలాగే ఈ లిపిని 8వ షెడ్యూల్‌లో పొందుపర్చుకోవాలని తద్వారా మన బంజారా బిడ్డలకు ఉపాధి తో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ విద్యానిధిలో పదిశాతం గిరిజన బంజారా విద్యార్థులకు కేటాయిస్తామని ఆయన హామి ఇచ్చారు.ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కొన్నే ఉంటాయని, కాబట్టి మన బిడ్డలు వెయ్యి మందికి